impact
www.impactmeasurement.co.in

Date : 30-Apr-2012 Edition : Hyderabad Page No.: 6 Page Name: n.a. Size: 77.68 sq. cm

Sector: Others Circulation: 383825 AVE: INR 59039.99 Frequency: Daily

Publication: Eenadu Title: 7UP Dance Competition

ఈనాడు

# పోటాపోటీగా నృత్యవిన్యాసాలు



కుర్రకారు జోరు

రవీంద్రభారతి: అల్లు అర్జున్‌తో కలిసి డ్యాన్స్ చేసేందుకు అవకాశాన్ని కల్పిస్తూ 7 అప్ ప్రారంభించిన 'డ్యాన్స్ ఫర్ మీ-లెమన్ గ్యాంగ్' ఎంపిక పోటీలు రవీంద్రభారతి వేదికపై ఆదివారం జరిగాయి. ఏడుగురు యువ నర్తకీ, నర్తకులతో కూడిన జట్లు నువ్వా.. నేనా అన్నట్లుగా నృత్యవిన్యాసాలను ప్రదర్శిస్తూ పోటీపడ్డాయి. ఫైనల్స్‌లో గెలిచిన జట్టుకు అల్లు అర్జున్, శింభుల ముందు నృత్యం చేసే అవకాశంతో పాటు రూ.51 లక్షల బహుమతిని సొంతం చేసుకోవచ్చునని పెప్సీకో సంస్థ వెల్లడించింది. మే 23న ఫైనల్స్ ఉంటాయని, త్వరలో వేదిక ప్రకటిస్తామని నిర్వాహకులు తెలిపారు. నృత్యదర్శకులు రామ్ ప్రసాద్, వి.ధన్‌రాజ్‌లు ఈ ఎంపిక ప్రక్రియకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.



© Eenadu www.eenadu.net